# కామందుగారి కపాలం

**★ ★ కె. సభా ★ ★**

"నిజంగా నాకు తెలియక పోయింది, ఈ జగత్తులో నమ్మదగిన మిత్రుడు అప్పుడు నీవు ఒక్కడివే ననీ.నీవే నిజమైన స్నేహితుడవని" వికవిక మంటుతున్న పెదిమలతో ఒక్కసారి జిహ్వను బయటకు సాచి అన్నది కపాలం. తోటి గిజిగాడు కొయ్యబారి నిలబడిపోయాడు. కాష్టానికి ఉత్తరపు దిక్కున ఉన్న నేరేడు చెట్టు కొమ్మలో నుండి "అవును... అవును" అన్నట్టు కూసింది గూబ. "వినండి... వినండి... ఓ సభ్య మానవులారా వినండి" అంటూ ఎలుగెత్తి అరచింది గుంటనక్క.

"ఎందు కలా నిలబడి పోయావు. ఈ దినం నీ కేమంత శ్రమ గలిగి ఉండదనుకొంటాను. అన్నీ శ్రీగంధపు కర్రలే. ఐదారు డబ్బాల ఆవు నేతిని కూడా క్రుమ్మరించారు. వాటికి తగినట్టు నా శరీరం కూడా ఎక్కువ కొవ్వు పట్టిందే. నూనె ఎక్కువే ఉంటుంది. అదిగో చూడు ఆవైపు విడివడి మండుతున్న కుడి భుజం కండరాలు. ఇంకో పావు గంటలో అన్నీ భస్మీపటలమౌతాయి." కపాలం నాలుకలు సాచుకొని పరిభ్రమిస్తున్న అగ్ని జ్వాలలో నుండి నిద్రలో ఆవిలిస్తున్నట్టు చెప్పింది.

గిజిగాని రెండు కాళ్ళూ గడగడలాడి పోయినై. కాష్టాన్ని ఎగవేస్తుండిన గూటాన్ని గట్టిగా ఊనుకొని నిలబడ్డాడు.

"భయపడకు.. ఉదయం వరకూ నేను మాట్లాడుతూనే ఉన్నాను. ఆ వెనుక చచ్చి పోయాను. నిజానికి నేను పూర్తిగా చచ్చిపోలేదు. నా లోని కొన్ని అణువులు ఇంకా ప్రాణంతోనే ఉన్నాయి. ఇప్పు డిప్పుడే చచ్చి పోతున్నాయి. ఐనా ఈ నిర్జన ప్రదేశంలో నా లోని చివరి కణం కూడా ఈ లోకంనుండి మాయమయ్యే వరకూ నాకు తోడుగాఉన్న మానవుడు నువ్వొక్కడివే. అందరూ వెళ్ళిపోయారు. కొడుకులు ముగ్గురూ వెళ్ళిపోయారు. కొడుకుల కంటే కూతుర్లు ఎక్కువ అభిమానం చూపుతా రంటారు. వారు ఇంటి వద్దే ఆగిపోయారు. భార్య కూడా అంతే. చివరికి నా నీడ కూడా ఎక్కడ పోయిందో కన్పించడం లేదు. ఈ అగ్ని శిఖల్లో అదెక్కడో అదృశ్యమైంది. ఎంత ఆశ్చర్య మిది!" మంటలోనుండి గజం యెత్తున పైకి లేచి మృదువుగా పలికింది కపాలం. "అయ్యో పాపం!" అంటూ అరిచింది జెముడు కాకి కుడిప్రక్క నున్న ఈత చెట్టునుండి.

గిజిగాని కుడికాలు వంకర తిరిగింది. అతడు నిలున లేక ఆ ప్రక్కనే ఉన్న నల్లగుంటకి చేరగిలబడి ఉత్సాహంగా పైకి లేస్తున్న మంటల వైపు తేరిపార చూచాడు. తన జీవితంలో ఎన్నడూ లేని విచిత్రమైన ఘట్టంలో పడ్డాడు. తా నెక్క డున్నాడు? ఇది స్వప్నమా? నిజమా? "కాదు... కాదు... స్వప్నం కాదు నీవు ఉన్నది స్మశాన వాటికలోనే. మీ ఊరి కామందు గారిశవాన్ని కాలుస్తున్నావు" అంటున్నవి పరిసరాలు. గిజిగాడు క్షణం ఆలోచించాడు. తన యాభై ఎనిమి దేళ్ళ జీవితంలోనూ దాదాపు పదేను వందల శవాలను దహనం చేసి ఉంటాడు. వందలాది కపాలాలు పెటిల్లు పెటిల్లు మని చిట్లి పోతున్నపుడు టపాకాయలు ప్రేలుడు లాగా భావిస్తూ ఉండేవాడు. రొమ్ము దుంపలు ప్రక్కకు జరిగిపోతే నిటారుమంటూ నిలబడ్డ శవాలను గూటంతో పడ్రదోసి దుంపలతో నలగ్రదొక్కిన ఘట్టాలెన్ని లేవు! అయినా ఈ రాత్రి చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ తలకాయ మాట్లాడుతున్నది. బహుశా కామందు చచ్చిన వెనుక కూడా పగను సాధిస్తున్నాడా!

పైకి లేచాడు గిజిగాడు. తూర్పున ఒక మెరుపు మెరిసింది. మర్రి చెట్టులో తలలను క్రిందకి వ్రేలా డేసిన చీకిరాళ్ళు కీచు కీచు మంటూ రెక్కల నాడించాయి. కుంట గట్టుమీద చిరుత పులి గాండ్రింపు విన్పించింది.

"నిజమే. ఆ రోజు నిన్ను కొట్టిన చేతు లివే. చూడు. ఆ వ్రేళ్ళెలా మాడి పోయాయో! ఆ మణికట్టు పాలపూసల దొంతరలా ఉంది. గిజిగా! ఆ దినం నువ్వు ఏడ్చావు కదూ! నిన్ను గోపురానికి కట్టించి తన్నించాను. నా కుడి కాలు నొప్పి పట్టుకొన్నది. ఇదే ఇటు చూడు. ఆ పాదం బాగా మండి పోతున్నది. నరనరనూ చిట్లిపోతున్నది. ఎముకలు పెట్లిపోతున్నవి. గిజిగా! నేను మాట్లాడుతున్నానని నీకు ఆశ్చర్యంగా ఉందా? అవును. మంటలలో మాడి పోతున్న కపాలం మాట్లాడుతున్నదని నీవు అదిరి పోతున్నావు. నేను దయ్యాన్ని కాను. భూతాన్ని కాను. నీ కా భయం అవసరం లేదు. నేను ప్రాణంతో ఉన్నపుడే నీకు క్షమాపణ చెప్పుకోవలసింది. అలా జరుగలేదు. ఆ నాడే నీవే నిజమైన హితుడవని, పురోహితుడవని, బంధువని, ఆత్మబంధువని, మిత్రుడవని, ఆప్త మిత్రుడవని నేను తెలుసుకోలేక పోయాను. ఇప్పుడు తెలుసుకొన్నాను. పశ్చాత్తాపంతో ఏడుస్తున్నాను. నా శోకం నీకు కన్పించదు. వేనిప్పుడు వేయి మడుగుల కన్నీటిని కార్చి శోకంతో విలపిస్తున్నాను. అయినా నీ కొక్క కన్నీటి బిందువైనా కన్పించదు. ఆ నీరు ఇంకి పోయింది. అసలు కళ్ళే పోయినవి. ఇదిగో చూడు. నా కన్నులున్న చోట ఎంత లోతు గుంటలు పడ్డాయో! నీవు నమ్ముతున్నావా గిజిగా! నిజంగానే చెబుతున్నాను. నేను పరితప్త హృదయంతో దహించుకు పోతున్నాను. అలాంటి వేదనను అనుభవిస్తున్నా ననడానికి నిదర్శనం కావాలా! ఇటు చూడు... నా గుండె లెలా మండి పోతున్నాయో! రొమ్ము దుంపపు సమంగానే పెట్టావు. ప్రక్క ఎముకలు బాగా చితికి పోయాయి. పూపిరి తిత్తులను చూశావా! అరెరే! చిటికెలో మాడి పోయింది గుండె. నా హృదయం ఈ విధంగా బొగ్గులు కావడమే నా కిష్టం! నీ వంటి వారి నెందరినో చిత్ర హింస పెట్టిన నాకు హృదయం లేదు. ఉన్నా అది ఉక్కుకంటే కఠినమైనది. వేడది వెన్న లాగా ద్రవించగల్గింది. కానీ మాడి పోయింది. నన్ను క్షమించవూ! ఏ మంటావ్ గిజిగా!"

రెండు గుంట నక్కలు అతి సమీపానికి వచ్చి బిత్తరి చూపులు చూస్తూ నిలబడ్డాయి. గిజిగాడు కొంచెం ముందుకు వంగి అవి గుంట నక్కలని తెలుసుకొని తన నాడి పట్టి చూచుకొన్నాడు. తన్ను తానే నమ్మలేక పైకి లేవబోయి నిస్సత్తువగా కూలన్నాడు.

"ఆ రోజు నీవు చేసిం దేమీ లేదు. అది అసలు తప్పని ఎవరూ అనుకోరు. ని న్ననవసరంగా బాధించాను. దాన్ని మరచిపో! మరచిపోవూ!..."

గిజిగాని కీమారు మంటల్లో కాలుతున్న కపాలం కన్పించలేదు. కపాల స్థానంలో అతి దీనుడై కన్నీరు కారుస్తున్న కామందు ముఖం కన్పించింది. అతని నెరసిన మీసలు అస్పష్టంగా వెండి సరిగె లాగా మిలమిల లాడుతున్నాయి. వెన్నట్టు తలపాగా ధగధగ మెరిసి పోతున్నది.

"జ్ఞాపకం వచ్చిందా! ఆ రోజు... గోపు రానికి నిన్ను పగ్గాలతో కట్టించి చితుక దన్నించిన రోజు..." కామందు గొంతు సన్నగిల్లింది. అతని ఉంగరాల వ్రేళ్ళు... ఆ ఎడమ చేతిలోని చిటికెన వ్రేలిలోని వజ్రపు ఉంగరం స్పష్టంగానే కన్పించింది. ఆ వజ్రంలో ఏదో ఒక వలయం కన్పిస్తోంది. ఆ వలయంలో ఒక దృశ్యం! ఆ దృశ్యంలో ఉన్నది తానే.

"ఆ రోజు...జ్ఞాపకం ఉందా!" మళ్ళీ స్వరం వినబడింది మెల్లగా.

"ఉంది...దేవరా! ఉంది..." అంతకంటే మెల్లగా పలికాడు గిజిగాడు. గిజిగాడు ఎప్పుడూ కామందుని



కపాలం కన్నీరు కారుస్తున్నది

"దేవతా!" అంటుంటాడు. కామందు కొడుకును "ధాతా అంటుంటాడు. మిగిలిన రైతులను "నాయనా" అంటుంటాడు.

"ఆ రోజు!" మళ్ళీ వినిపించిం దా స్వరం!

అవును. "ఆ రోజు!" గిజిగాడు అత్తగా రింటికి కదులుతున్నాడు. తాను వెళ్ళదలచింది అత్తగా రింటికి. అతడు వెళ్ళింది కూడా అత్తగా రింటికే. పల్లెలలో కారాగారానికి వెళ్ళడాన్నిగూడా అత్తగా రింటికి వెళ్ళడమనే అంటారు. అందులో గొప్ప అర్థం కూడా ఉంది గిజిగాడు జైలుకు వెళ్ళాలని బయలు దేరలేదు. కొత్తగా పెళ్ళి చేసుకొన్న మోజుతో అత్తగారింటికి బయలుదేరాడు. అల్లుని తీసుకు పోవడానికి ఆచారం మేరకు తన బావమరది కూడా వచ్చాడు. గిజిగాడు సరిగంచు పంచెను కట్టుకున్నాడు. దుమ్ము గుడ్డ తలపాగా చుట్టుకొన్నాడు. కోటు తొడుక్కున్నాడు. హరిజన వాడకంతా తానే పెద్ద గనుక గ్రామస్థుల్లో మేటి రైతులు పిల్లవాడు తలో బట్ట చదివించారు. గొడుగును పట్టుకున్నాడు. పిడికె డెత్తున్న కిర్రు చెప్పులు తొడిగాడు. వాటికి పైన చెమ్కీలు కూర్చబడినాయి. వీధి వెంబడి దర్పాకంగా నడుస్తుంటే కామందుగారబ్బాయి ఎదురై నాడు. అంతే! అతనొకసారి గిజిగాణ్ణి ఆపాదమస్తకం పరిశీలించాడు. ఆ తీక్షణమైన చూపులకు గిజిగాడు వణికిపోతూ నిలబడ్డాడు. అప్పుడే జ్ఞాపకానికి వచ్చింది. తాను పొరబాటు చేశానని. తరతరాలనుండి అనుసరించబడుతున్న మర్యాదను భగ్నం చేశానని. శతాబ్దాల తరబడీ పాటించబడుతున్న ఆచారాన్ని ఉల్లంఘించానని. సాంఘిక వ్యవస్థనే ధిక్కరించానని...పాపం! తక్షణమే క్రిందకు వంగి జోళ్ళుతీసి చేతుల్లో పట్టుకుని వినమ్రుడై నిలబడ్డాడు.

"ఒరేయ్ భాషా" కేక వేశాడు కామందు. ప్రక్కనే ఉన్న భాషా సాహెబ్ ఆజ్ఞ అన్నట్టు నిలబడ్డాడు. "వీణ్ణి తీసుకెళ్ళి ఆ గోవు రాతికి కట్టేయ్యండు" ప్రతిధ్వనించింది వీధి. చిటికెలోనే గిజిగాని రెడరెక్కలు విరిచి కట్టారు. భాషా బలప్రదర్శనం పావు గంట జరిగింది. కామందుల వారు కాలు నొప్పి వచ్చేవరకూ చితుకతన్నాడు.

"వెధవ... ఎంత పొగరు లేకుంటే కామందుల వారింటి ముందే చెప్పు తేసుకొని నడుస్తాడు. "ఎగువ గనిమా దిగువ గనిమా" అనే భేదం ఉంది "మాల వెధవ" అంటూ వ్యాఖ్యానించాడు గుడి పూజారి.

"అప్పటికీ ఒక హద్దుండాలి. ఎంత మిడిసిపాటమా? పట్టపగలే నడి వీధిలో మాలాడు చెప్పులేసు కెళ్ళడమే!" నసుగుతూ వెళ్ళింది పెద్దింటివారి ఇల్లేమ్మ.

"ఏదో లోటే వాడని మొన్న పెళ్ళికొడుకుతో తలో చేయి వేశారు. ఫలితం చూశారా! మాల బుద్ధి. "మాదిగ వాణ్ణి మాట్లాడించి కొట్టమని, మాల వాణ్ణి అసలు మాట్లాడించకనే కొట్టమని అన్నారిందుకే" అన్నాడు పావ్వాకు దుగ్గు పుక్కిటికెక్కిన్నా పిచయ్య.

గిజిగాని ఒళ్ళు చీరుకొని పోయింది. పీడి గుద్దులతో నెత్తురు గడ్డ కట్టుకు పోయింది. గుండెలు పగిలి చేరెడు నెత్తురు బయటపడి నేలమీద పేరిపోయింది.

"ఈ వెధవ అత్తగారిలు చూడవలసిందే" అంటూ వెళ్ళిపోయాడు కామందు. ఆ సాయంకాలమే గిజిగాణ్ణి లాకప్‌లో ఉంచారు. భాషా సాహెబ్ ఇంట్లో వందెం కోడికి తగిలించిన బంగారు లోలకులు దొంగిలించుకొన్నాడని నేరం మోపబడి నిమిషాలలో ఋజువై పోయింది. గిజిగాడు చెరసాలకు వెళ్ళాడు. ఐదు వారాలు కఠిన శిక్షను అనుభవించి నేరస్థుల జాబితాలో నమోదై బైట పడ్డాడు. ఆ రోజునుండి పొరబాటున కూడా జోళ్ళు తొడుగలేదు. వర్షంలో కూడా గొడుగు పట్టలేదు. చెప్పాలే లేనాథా గొప్ప గెందు కనుకున్నాడు.

(మిగతా 62 వ పేజీలో)

# కామందుల వారి కపాలం

(29 వ పేజీ తరువాయి)

"గిజిగా! ఎంత పొరపాటు చేశాను. ఇదే చేతులతో పౌరోహితునికి మా నాన్నగారి ఉత్తర క్రియలనాడు ఒక జత చక్కని జోళ్ళు దానం చేశాను. పట్టు కుచ్చుల గొడుగును బహూకరించాను. అలాంటి చేతులతోనే హితుడవై సేవకుడవై గ్రామాన్ని సర్వకాల సర్వావస్థల్లోనూ రక్షిస్తున్న నీకు దానం చేయలేదు గదా! నీ కష్టార్జితమైన చెప్పులు వేసుకొన్నందుకు క్రూరంగా శిక్షించాను. ఎంత పాపిని! అసలు నేను ధర్మానని ముందు నా చుట్టాలకు చెప్పింది కూడా నీవే! నన్ను చివరి క్షణం వరకూ కంటికి రెప్పలా కాచింది కూడా నీవే! నీ పట్ల నే నెంత అపచారం చేశాను! నన్ను మన్నించవూ? నీ చేతులు పట్టుకుంటున్నాను గిజిగా!"

కామందులవారి కపాలం కన్నీరు కార్చింది. గిజిగాడు దిగ్భ్రమతో పరిసరాలను చూచాడు. తీతువొకటి మూలుగుతూ వెళ్ళింది. నిలుచుండిన గుంటనక్కలు ఎగురులాడుతూ వెళ్ళిపోయినై. కళ్ళు మిరుమిట్లు గొలుపుతుండే వజ్రపు టుంగరంలో కన్పించే వలయం అతి చిన్నదిగా రూపొందుతోంది. ఆ ఉంగరంలోని వజ్రం ముక్కలేని నక్షత్రంలా ప్రకాశిస్తోంది. చివరి కది కన్పించ లేదు. ఒక్కసారి గాఢాంధకారం కమ్ముకొన్నది. ఏమై నవి మంటలు? గుంటికి అనుకొన్న గిజిగాడు మెల్లగా లేవబోయాడు. ధణ ధణ మంటూ శబ్దం వినిపించింది.

"గిజిగా! ఒరేయ్! దున్నపోతా!" కామందులవారి గొంతే వినబడుతోంది.

గిజిగాడు కళ్ళను నులుముకొంటూ పైకి లేచాడు.. కేదో తపీమని కొట్టుకున్నది. "అది ఉట్టి! ఆ పెట్టి పగిలిందే! పెద్దన్నం చిందిపోయింది లే!" అంటూ పైకి లేచింది చంద్రి.

"ఏరా! కోడి కూసిందే సంతపేటకు బండి రా మామిడి మొలకలు తోలుకు రావాలంటే ఎర్రు పటమెగిరినా పడుకున్నావేం! చక్క ఎము కలు విరగదన్నుతా తియ్ తలుపు గాడిదా!" అంటూ తిప్పలు పక్కాడు కామందు.

గిజిగాడు వణుకుతూ గడియ తీశాడు. చేతిలావు దుడ్డుకర్రతో, ఉబ్బెత్తుగా ఎదిగిన కుచ్చు మీసలతో ఎర్రగా మండుతున్న కళ్ళతో కామందుల వారి ముఖం భయంకరంగా కన్పించింది. అదిరే గుండెలతో బెదురు తున్న చూపులతో గిజిగాడు అన్నాడు "నువ్వింకా బ్రతికే ఉన్నావా దేవరా?" ఆ పలుకులు తనకే విన్పించలేదు. విన్పడటాని కవి నాలుక నుండి రాలేక లేదు. అతని పెదవాల నుండి ఒలికినవి. ★

# ★ సీతయ్య పట్టుదల ★

(30 వ పేజీ తరువాయి)

వదలిపెట్టి, ఒక పొలంలో పనివాడుగా కుదిరాడు. తనతో పాటే పనిచేసే ఒక రైతు కూతుర్ని పెళ్ళిచేసుకున్నాడు. అదే స్వర్గం... అదే పరమానందం... రాముడి జీవితానికి

## 2

ఎదురుగుండావున్న రాధను పిలిచి సీతయ్య, "అమ్మా రాధా! నువ్వే నాకు అందరికంటె ఎక్కువ అభిమానస్తురాలువు. నేను చెప్పేది నువ్వు విని తీరాలి. నా కొడుకయిన ఆ రామునితో కాని, వాడు భార్య అనుకొనే వెంకటమ్మతో కాని మాట్లాడావంటే ఈ ఇంట్లో నీకు ఒక్క నిమిషమైనా స్థలం వుండదు. ఇది బాగా జ్ఞాపకం పెట్టుకో!" సీతయ్య మాటలను శ్రద్ధగా విన్న రాధ అత నన్నదానికల్లా తలవూపింది "ఇది ఈవిధంగా జరగటానికి వీల్లేదు. మామయ్య మనస్సు తప్పకుండా కొద్ది కాలంలో మారిపోతుంది." అని రాధ ఏవేవో వూహించింది.

ఎన్నో రోజులు దొర్లిపోయాయి! రాముడు భార్య వెంకటమ్మ కొడుకును కన్నది. అది మొదలు రాముడు అనేక కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. ప్రతి రోజూ పొలం వెళ్ళాలంటే తండ్రి గుమ్మం మీదుగానే వెళ్ళాలి. ఇంటిని చూసి నప్పుడల్లా గుండెలు పగిలి పోయేటట్టు బాధపడుతూ, కుళ్ళికుళ్ళి ఏడ్చేవాడు. పట్టుదల మనిషి సీతయ్య పట్టిన పట్టుతో తన కొడుకు వైపు చూడనయినా చూసేవాడు కాదు.

కాని మెత్తని హృదయంగల రాధ, తనతోటి రాముడు కష్టాలు పడుతూంటే, చూట్టలేక సీతయ్యకు తెలియకుండా తను దాచి వుంచిన డబ్బును దొంగతనంగా వెంకటమ్మకు పంపిస్తూండేది. ఈ డబ్బు ఎవరిస్తూన్నది కూడా రామునికి ఏనాడూ తెలియనివ్వలేదు.

రోజులన్నీ ఓలా వుండవు. ఉన్నా ఉండనివ్వదు కర్మ. హఠాత్తుగా రాముడికి ప్రమాదమైన జబ్బుచేసి కొద్ది రోజుల్లోనే చనిపోయాడు. రాముడు చనిపోయిన వార్త విన్న రాధ తను తన మామయ్యకు చేసిన వాగ్దానం కూడా లెక్కచెయ్యక వెంకటమ్మను పరామర్శించడానికి ఆమె యింటికి వెళ్ళింది. తన పసిపాపనికి దిక్కెవరా అని విలపిస్తూన్న వెంకటమ్మ, రాధను చూసి వెక్కి వెక్కి ఏడ్చేసింది. వెంకటమ్మ పరిస్థితికి రాధకూడా చెప్పలేని బాధపడింది. "ఇంతవరకు మామయ్య మాట విని చెడిపోయి చాలా పాపం చేశాను. నా మూలంగానే కదా నీ కీ అవస్థ వచ్చిపడింది. నిన్ను నేను ఏవిధంగానూ కష్టపెట్టాలని ఇక్కడకు రాలేదు. ఏ విధంగా నయినా నీకు సహాయ పడాలనే నా అభిప్రాయం. నీకు తెలుసు కదా! ఈ అయిదు సంవత్సరాలనుంచి బొత్తిగా పంటలు పండలేదని! ఈ సంవత్సరం చాలా బాగా పండాయి. అందువల్ల మామయ్య చాలా ఆనందంగా వున్నాడు. ఈ పిల్లవాణ్ణి నా చేతికియ్యి... ఈ పాపణ్ణి తీసుకునిపోయి మామయ్య సంతోషంగా వున్న సమయంలో, అతని కళ్ళ ముందర పడేటట్టు చేస్తాను. ఆ ఆనంద సమయంలో మామయ్య భగవంతుని దయ వుంటే ఈ ముద్దుల పాపణ్ణి తన చేతుల్లోకి తీసుకుని పెంచవచ్చు." వెంకటమ్మ రాధ మాటలను విని రాధ హృదయాన్ని పూర్తిగా అర్థం చేసుకోగలిగింది. తన కొడుకు క్షేమం కోసమని పిల్లవాణ్ణి రాధ చేతుల్లోకి అందించింది....

## 3

కోసిన పంట కొట్టడానికి సిద్ధం చేయబడివుంది. రాధ ఒక ఎత్తయిన దిబ్బమీద సీతయ్యకోసం ఎదురు చూస్తూ కూర్చుంది. పండిన పంటను చూసి మురిసి పోతూ పనిలో నిమగ్నమైపోయిన సీతయ్య రాధను గుర్తించలేకపోయాడు. ఆ దారిని పోయే రైతులు రాధను, రాధ ఒడిలో హాయిగా ఆడుకొంటున్న పిల్లవాణ్ణి చూశారు. కాని సీతయ్యతో చెప్పే సాహసం ఎవరికి వుంది? సమయం పరిస్థితులను వూహించిన రాధ ఆ పాపణ్ణి సీతయ్య ఎదురుగా తీసుకుపోవటానికి సాహసించ లేకపోయింది. అస్తమయభానుడు సెలవు తీసుకొంటున్నాడు అప్పటికే! పక్షులు గూళ్ళు చేరుకుంటున్నాయి. కాని సీతయ్య రానేలేదు.... ఎదురు చూసి ఎదురుచూసి రాధ తన ఒడిలో హాయిగా నిద్రపోయిన పాపడితో చీకటి పడిన తరువాత ఇల్లు చేరుకుంది.

మరునాటి రోజు ఉదయం రాధ పిల్లవాణ్ణి ఎత్తుకుని సీతయ్య వచ్చేదారిలో ఆ దిబ్బ మీదనే కూర్చుంది. ఆ ప్రక్కనే వున్న గడ్డి పూవులు, అందమైన ఆకులతో ఒక దండ కట్టి పాపడి తలకు కట్టింది. ఆ గడ్డి పూవులతోనే ఆ పాపడు ఎంతో అందంగా కనిపించాడు. తనివితీరా ముద్దు పెట్టుకుంది. అదే సమయంలో పొలంలోకి పోతూన్న సీతయ్య రాధను చూసి తన మనుష్యుల్ని పొలంలోకి పొమ్మని, రాధను సమీపించాడు. సీతయ్యను చూసిన రాధ గుండెలో తళ్ళు తెలు పరుగెత్తాయి.

"రాధా... నిన్నంతా ఎక్కడ వున్నావు? ఇక్కడ ఏం చేస్తున్నావు? ఈ అబ్బాయి ఎవరు?"

రాధ మెల్లగా సీతయ్యకు సమాధానమిచ్చింది. "ఈ దిక్కులేని పిల్లవాడు రాముడి కొడుకు."

రాధ సమాధానంతో సీతయ్య నెత్తిన ..." నీకో చెప్పలేదూ... అక్కడకు వెళ్ళవద్దని?"